బాధిత కుటుంబానికి పరామర్శ

గఫార్ కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజ్

వంగూరు, మార్చి 16: మండలంలోని మాజీ జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు హామీద్ తండ్రి గఫార్ (72) అనారోగ్యంతో బాధ పడుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. అలాగే మండలానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ వెంకటమ్మ అనా రోగ్యానికి గురై దవా ఖానలో చికిత్స పొందుతూ శని వారం తెల్లవారుజామున మృతి చెం దింది. దీంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్య క్షుడు గువ్వల బాల్‌రాజ్ నాయకులతో కలిసి మృత డోలకు నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పరా మర్శించినవారిలో కల్వకుర్తి మాజీ మున్సిపాల్ చైర్మన్ ఎడ్మసత్యం, బీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి గణేశ్‌రావు, నాయకులు కమలాకర్‌రావు, నరేందర్‌రావు, ప్రశాంత్ రావు, ఎల్లాగౌడ్, అంజి, లక్ష్మణ్, సత్యంతో పాటు పలు వురు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

-ఎమ్మెల్యే కశిరెడ్డినారాయణరెడ్డి

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి

చారకొండ, మార్చి 16: సీఎంఆర్ఎఫ్ పేదలకు వరంలాంటిదని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డిఅన్నారు. ఆదివారం హైద రాబా డ్‌లోని ఆయన నివాసంలో మండ లంలోని చంద్రాయన్‌పల్లికి చెందిన జమ్ముల వెంకటేశ్‌కు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూ రైన రూ. 58వేల చెక్కును అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సీఎం సహాయనిధి అప దలో పేదలకు ఎంతో భరోసా కల్పిస్తుందని చెప్పారు. అర్హులు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బాద గోని సాంబయ్య గౌడ్, నాయకులు శంకర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

లెప్రసి కేసు గుర్తింపునకు సర్వే

నాగర్‌కర్నూల్ టౌన్, మార్చి 16: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 17నుంచి మార్చి 30వరకు 14రోజులు పాటు లెప్రసి కేసు డిటెక్షన్ క్యాంపెయిన్ సర్వే నిర్వహిస్తున్నట్లు డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్సీడీసీ సర్వేకు సంబంధించిన డబ్బులు రావడం జరిగిందని, సర్వే విజయవంతంగా నిర్వహించిన వెంటనే డబ్బులను బ్యాంక్ ఖాతాలలో వేస్తామన్నారు. జిల్లాలోని ఆశా కార్యకర్తలు ఈ సర్వేలో పాల్గొని విజయవంతం చేయాలని ఆదేశించారు. సమాజంలో దాగి ఉన్న కుష్టువ్యాధి గ్రస్తులను గుర్తించి సత్వరమే చికిత్స అందించి అంగ వైకల్యం భారిన పడకుండా కుష్టు వ్యాధి వ్యాప్తి చెందకుండా ప్రతి సంవత్సరం ఎల్‌సీడీసీ సర్వే చేయనున్నట్లు తెలిపారు. వైద్యాధికారులు, పర్యవేక్షణ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొనాలని సూచించారు.

నాలుగో రోజుకు చేరిన దీక్షలు

దీక్షలో కూర్చున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కోడేరు, మార్చి 16: ఎస్సీ వర్గీకరణ పూర్తిస్థాయిలో అమలయ్యే వరకు గ్రూప్1, గ్రూప్2, గ్రూప్ 3, పరీక్ష ఫలితాలు విడుదల చేయొద్దని మంత్రి వర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని, తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాదిగలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు నాలుగో రోజుకు చేరుకున్నది. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మిద్దె కృష్ణయ్య, బహుజన సంఘాల జిల్లా ఉపాధ్యక్షుడు ఆది సోమనాథ్, రామకృష్ణ, శరత్, నాగేశ్, ఆది శ్రీనివాసులు, ఉస్సెన్, లింగస్వామి, బాలకృష్ణ, దర్గయ్య పాల్గొన్నారు.

ఊర్కొండలో..

ఊర్కొండ, మార్చి16: మండలంలోని జాతీయ రహదారిపై నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు నాలుగో రోజుకు చేరింది. ఈ సందర్భంగా జిల్లా నాయకులు రాజు మాదిగ మాట్లాడుతూ.. 59 ఉపకులాలకు జనాభా ప్రతిపాదికన ప్రకారం ఏబీసీడీ గ్రూపులుగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా. Gorati Srinivasulu S/o Gorati Mallaiah, aged 37 years, Occ: Agriculutre R/o H.No.3-82, Raichedu Village, Uppununthala Mandal, Nagarkurnool Dist., **Applicant / Borrower,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నాగర్‌కర్నూల్ బ్రాంచ్ గారికి ఇల్టీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్టీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇల్టీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నాగర్‌కర్నూల్ బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of residential house No.1-1/145, extent 271 Sq.yards, (226.58 Sq.mts) RCC roof plinth area 200 sq.fts., Acc sheets 384 Sq.fts., situated at Raiched Village, Uppununthala Mandal, Nagarkurnool Dist. **bounded by: East:** Seri and House of Thimmaiah, **West:** Road, **North:** Road , **South:** Road

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar,
Mahabubnagar. Cell: 9440330760

మానవాళికి టీకాలే సంపూర్ణ ప్రాణరక్ష

● జిల్లా అధికారి రవికుమార్‌నాయక్

నాగర్‌కర్నూల్, మార్చి 16: జిల్లాలో వందశాతం టీకాకరణ లక్ష్యంగా పనిచేస్తున్నామని జిల్లా టీకాకరణ అధికారి రవికుమార్‌నాయక్ అన్నారు. జాతీయ టీకాకరణను పురస్కరించుకొని ఆదివారం జిల్లాలోని తెలకపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. దవాఖానలో వ్యాక్సిన్ నిల్వలు, రికార్డులను, శీత తీరణ మెయింటనెన్స్‌ను ప్రత్యేకంగా పరిశీలించారు. ప్రతి చిన్నారికి 12 ప్రాణాంతక వ్యాధులు క్షయ, హెపటైటిస్-బి, పోలియో కంఠసర్పి, కోరింత దగ్గు, ధనుర్వాతం, హిమోఫిలస్ ఇన్ఫ్లుఎంజా టైప్-బి, నిమోనియా, నీళ్లవిరేచనాలు, తట్టు, రుబెల్లా, మెదడువాపు వ్యాధులు రాకుండా నివారించడానికి టీకాకరణ చేస్తున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ చింతపట్ల నీరజ్‌కుమార్, పర్యవేక్షకుడు పసియోద్దీన్, యాదగిరి, రవీందర్‌రావు, అనురాధ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా. Meesala Vijayakumar S/o Meesala Bondaiah, aged 41 years, Occ: Agriculture, R/o H.No.8-119, now H.No.22-175, Valapatla, Achampet town, Nagarkurnool Dist., **Applicant / Borrower,** Meesala Yadamma W/o Meesala Bondaiah, aged 58 years, Occ: House hold R/o Achampet Town & Mandal, Nagarkurnool Dist., **Co-applicant / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నాగర్‌కర్నూల్ బ్రాంచ్ గారికి ఇల్టీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్టీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇల్టీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నాగర్‌కర్నూల్ బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of residential house plot, part of extent161.33 Sq. yards, out of 242 Sq.yards in Sy.No. 21/A, 21/E situated at Thangapur Village, Achampet Mandal, Nagar kurnool Dist, **bounded by: East:** Own land of Vender (now road), **West:** place of N. Jangamma, **North:** Part of open place, **South:** Road.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar,
Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా. Buram Venkatesh S/o Buram Veeraiah, age 26 years, Occ: Agriculture, R/o H.No.7-43, Nadimpally Village, Achampet Mandal, Nagarkurnool Dist., **Applicant / Borrower,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నాగర్‌కర్నూల్ బ్రాంచ్ గారికి ఇల్టీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్టీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇల్టీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నాగర్‌కర్నూల్ బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of non agriculture land in Sy.No. 6/E1/1/1/1/3, total extent 181.5 Sq.yards (0.0150 gts) situated within the limits of Nadimpally Village, Achampet Mandal, Nagar kurnool Dist., **bounded by: East:** Open place of Buram Venkatesh, **West:** R& B road, **North:** R & B road, **South:** Land of R. Sreenaiah.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar,
Mahabubnagar. Cell: 9440330760

SHRIRAM Finance **వాహనములు అమ్మబడును**

SNo.	VEHICLE NO.	DISCRIPTION	MODEL
1	AP15AZ-9677	XYLO E4 BS4 DIESEL 7 SEATER	2011
2	TS31TA5400	MAHINDRA TREO ZOR EV	2022

పై వాహనాలు తేది: 18-03-2024 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ్ ఆటో మాల్ యార్డ్, భూత్పూర్, మహబూబ్‌నగర్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

హౌస్ నెం.20-15/4/A/1, 1వ అంతస్తు, శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి కాంప్లెక్స్, LIC ఆఫీస్ ప్రక్కన, నాగర్‌కర్నూల్ రోడ్, అచ్చంపేట -509375. నాగర్‌కర్నూల్ జిల్లా. తెలంగాణ రాష్ట్రం. సెల్: 98483 21685

నిర్వహణ గాలికి

● ఎండిపోతున్న పల్లె ప్రకృతి వనం ● చోద్యం చూస్తున్న అధికారగణం

వృథాగా ఉన్న నీటి ట్యాంక్

కోడేరు, మార్చి 16: మండలంలోని ఊరగుట్టపై రూ. లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతివనం నిర్వహణ లేకపోవడంతో మొక్కలు ఎండిపో తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణాన్ని కాపాడటానికి గత ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీల్లో పల్లె ప్రకృతివనాన్ని ఏర్పాటుచేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ ప్రకృతి వనానికి నీళ్లు పెట్టక పోవడంతో నాటిన చెట్లు ఎండిపోతున్నాయని స్థానికులు అంటున్నారు. గత ప్రభుత్వం తెలంగాణకు హరిత హారం పథకంలో భాగంగా ప్రతి పంచాయతీలో ప్రభుత్వ భూమిలో పల్లె ప్రకృతివనాన్ని రూ.లక్షల వ్యయంతో ఏర్పాటు చేసింది. గత ప్రభుత్వం ఉన్నంత వరకు పంచాయతీ ట్యాంకర్ ద్వారా ఈ వనానికి నీళ్లను వదిలిన పాలకులు ఆ తరువాత దాని నిర్వహణను పట్టించుకోలేదు. దీంతో లక్షల వ్యయంతో నాటిన మొక్కలు నేడు నీటి సౌకర్యం లేక ఎండిపో తున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే చాలా మొక్కలు ఎండి పోగా మరి కొన్ని మొక్కలు ఎండిపోయే దశలో ఉన్నాయి. ఏడాదిన్నర కాలంగా గ్రామ పంచాయతీ వారు వీటి నిర్వహణను గాలికి వదిలేయడంతో మొక్కలు నీళ్లు లేక ఎండిపో తున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. అదేవిధంగా మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల ఫథకంలో భాగంగా నిర్మితమైన పసుపుల పాన్‌గల్ బ్రాంచి కాల్వ వెంట ఇరువైపులా నాటిన మొక్కలకు నీళ్లు అందించకపోవడంతో ఎండిపో తున్నాయని మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గత ప్రభుత్వం పర్యావరణాన్ని కాపాడటానికి ప్రతి పంచాయతీలో నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలను నాటించింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పంచాయతీ పాలకులు మొక్కల సంరక్షణను గాలికి వదిలేశారు. ఈ విషయమై ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రావణ్‌కుమార్‌ను వివరణ కోరగా పల్లె ప్రకృతి వనం నిర్వహణ సమయం అయిపోయిందన్నారు. మూడేళ్లు మాత్రమే వాటి నిర్వహణను చూడాలని ఆదేశాలు ఉన్నందున మూడేళ్ల అనంతరం దాని సమయం ముగిసినందున నీళ్లు అందించడం లేదన్నారు. నీటిని అందించడానికి కృషి చేస్తామన్నారు.

పల్లె ప్రకృతి వనంలో నీళ్లు లేక ఎండిపోతున్న మొక్కలు

నకిలీ వెబ్‌సైట్లను నమ్మకండి

శ్రీశైలం, మార్చి 16: శ్రీశైల మహాక్షేత్రానికి వచ్చే యాత్రికులు నకిలీ వెబ్‌సైట్లను ఆశ్రయించి మోసపోకూడదని ఆలయ ఈవో శ్రీనివాసరావు సూచిస్తున్నారు. ఇటీవల దేవస్థానం నిర్వహిస్తున్న వసతి సముదాయాల పేరిట ఏర్పడిన నకిలీ వెబ్‌సైట్ వల్ల పలువురు యాత్రికులు మోసపోయినట్లు తమ దృష్టికి వచ్చినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం ఆమోదించిన, దేవస్థానం నిర్వహిస్తున్న అధికారిక www.aptemples.ap.gov.in, www.srisailadevasthanam.org ఖచ్చిత సమాచారం ఉంటుందన్నారు. వివరాలకు 833901351,52,53లను మాత్రమే సంప్రదించాలని కోరారు.

జేఎల్ సాధించిన ప్రవీణ్ కుమార్‌కు సన్మానం

ప్రవీణ్ కుమార్‌ను సన్మానం చేసిన ఉద్యోగులు

కొల్లాపూర్ రూరల్, మార్చి 16: పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు ప్రవీణ్ కుమార్ జేఎల్ సాధించడంతో పట్టణంలోని పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు. ఆదివారం ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ ఇంటికి వెళ్లి శాలువాతో సన్మానంచేసి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు నారాయణ యాదవ్, చెన్నయ్య, శ్రీనివాసులు, మల్లికార్జున్ యాదవ్, కురుమయ్య యాదవ్, రాముడు యాదవ్, రాజు యాదవ్, సత్యనారాయణ యాదవ్ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

ఆర్థిక సాయం అందజేస్తున్న భాస్కర్‌రావు

వెల్దండ, మార్చి 16: బాధిత కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని సింగిల్ విండో చైర్మన్ భాస్కర్‌రావు అన్నారు. మండలానికి చెందిన జంగిలి ఇదమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాన్ని భాస్కర్‌రావు ఆదివారం పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రగాఢ సానుభూతి తెలియపర్చారు. అనంతరం ఇదమయ్యకు టుంబానికి రూ. 10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయనతోపాటు బీఆర్ఎస్ నాయకులు చల్లా మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నిరంజన్, మాజీ సర్పంచ్ సాయికుమార్, నిరంజన్, ఆనంద్, జగన్, జోగు రవికుమార్, ప్రసాద్ ఉన్నారు.

మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు

చారకొండ, మార్చి 16: రంజాన్ మాసం పురస్కరించుకుని మండలంలోని జూపల్లిలో మైనార్టీ సోదరులకు బీఆర్ఎస్ నేత, సింగిల్ విండో చైర్మన్ భాస్కర్‌రావు ఆదివారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. బాలేమియా, సాయికుమార్, మాజీ ఉప సర్పంచ్ జగపతి, మైబుయాదవ్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా అంత్రరాష్ట్ర బండలాగుడు పోటీలు

ఉప్పునుంతల, మార్చి16: మండలంలోని మామిళ్లపల్లి లక్ష్మీనరసింహాస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం నిర్వహించిన అంత్ర రాష్ట్ర బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి ప్రారంభించారు. తిలకించడానికి వచ్చిన వారికి మాజీ జెడ్పీటీసీ ప్రతాప్ రెడ్డి, ఉప్పరిపల్లి మాజీ సర్పంచ్ అనంతా ఇంద్రాసేనా రెడ్డి సోదరులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతర విజేతలకు బహుమతులు అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ నర్సింహారావు, ఈవో నర్సింహులు, నాయకులు అనంతారెడ్డి ప్రతాప్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు వేణుగోపాల్ రావు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

నాగర్‌కర్నూల్ టౌన్, మార్చి 16: జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆర్టీసీ అసిస్టెంట్ డిపో మేనేజర్ బాల సరస్వతి, సేవా సమితి కన్వీనర్ విశ్వప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వంద రోజుల పాటు సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రయాణికులకు ఉదయం 9:గంటల నుంచి సాయంత్రం 5:గంటల వరకు ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు ఉచితంగా నీటిని అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సేవా ట్రస్ట్ కన్వీనర్ ఈశ్వరయ్య, భక్తులు సత్యనారాయణ, లింగం, సుప్రజ, సువర్ణ, పద్మ, సునంద, సతీశ్ ఉన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న అసిస్టెంట్ డిపో మేనేజర్

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ

నాగర్‌కర్నూల్, మార్చి 16: మండలంలోని పెద్దాపూర్‌లో ఆదివారం ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఇచ్చిన మాటప్రకారం ఇండ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, భూమి ఉన్న రైతులకు రైతు భరోసా, భూమి లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా ఏడాదికి 12 వేలు అందిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్లను అర్హతను బట్టి విడతల వారీగా మంజూరు చేస్తామన్నారు. అదేవిధంగా మండలంలోని గట్టునెల్లికుదురులో బస్‌స్టాప్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఇందుకుగాను రూ. 50లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిగ్రస్తులు త్వరగా కోలువాలి

తాడూరు, మార్చి 16: పోషకాహారంతో క్షయ వ్యాధిగ్రస్తులు త్వరగా కోలు కోవాలని ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఆవరణలో క్షయ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా పోషకాహార కిట్టును ఇచ్చే కార్యక్రమానికి ఆదివారం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.. ఈ అదనపు పోషకాహారం కిట్లను విని యోగించుకుని క్షయ వ్యాధి నుంచి త్వరగా కోలు కోవాలని సూచించారు. అనంతరం డీఎంహెచ్‌వో కేవీ స్వరాజ్యలక్ష్మి మాట్లాడుతూ.. డిసెంబర్ 7నుంచి నిర్వహించిన వందరోజుల నిక్షయ్ శివిర్ కార్యక్రమంలో ఇప్పటివరకు జిల్లాలో 238 క్యాంప్‌లను ఏర్పాటుచేసి 132588 మందికి టీబీ వ్యాధికి పరీక్షించామన్నారు. డిప్యూటీ డీఎం హెచ్‌వో డాక్టర్ వెంకటదాస్, నాట్కో ఫార్మా కంపెనీ ప్రతినిధి మదన్మోహన్, ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రాజశేఖర్, వైద్యాధికారి సంతోశ్ అభిరాం పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి కొబ్బరికాయ కొడుతున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

వక్ఫ్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలి

● ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ జబ్బార్

నాగర్‌కర్నూల్‌టౌన్, మార్చి 16: మైనార్టీల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బిల్లును వెంటనే ఉప సంహరించుకోవాలని ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ జబ్బార్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని స్థానిక సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణకు వక్ఫ్ బిల్లుపై పౌర చర్చ అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. మైనార్టీల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. పార్లమెంట్ నియమించిన జేపీసీలో ప్రతిపక్ష సభ్యులు సూచించిన సవరణను కూడా ఆమోదించకుండా నియంతృత్వంగా ఆమోదించడం సరి కాదన్నారు. కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ ధోరణి ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరారు. కార్యక్రమంలో ఆవాజ్ యూనియన్ నాయకులు అబ్దుల్లా ఖాన్, మైనార్టీ హక్కుల సాధన సమితి నాయకులు నిజాం, అడ్వకేట్ అమిద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎండీ జబ్బార్

నత్తనడకన పంచాయతీ పనులు

అసంపూర్తిగా ఉన్న మిట్యాతండా పంచాయతీ

బిజినేపల్లి, మార్చి 16: మండలంలోని మిట్యాతండా గ్రామ పంచాయతీ నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. కేసీఆర్ ప్రభుత్వం హయాంలో అక్టోబర్ 2023 సంవత్సరంలో పాలనా సౌలభ్యంకోసం చిన్న గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసి పంచాయతీ భవనాలను ఏర్పాటు చేశారు. కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీల నిర్మాణం గురించి పట్టించుకోవడం లేదు. దీంతో 20 లక్షలతో చేపట్టిన నిర్మాణ పనులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. గ్రామ పంచాయతీకి సొంత భవనం లేక ఒక ఇంటిని అద్దెకు తీసుకొని పంచాయతీని నడిపిస్తున్నారు. దీంతో సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం స్పందించి పంచాయతీ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నారు.

పీఆర్టీయూ రాష్ట్ర నేతలకు సన్మానం

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 16: జిల్లా పీఆర్టీయూ అధ్యక్షుడు బల్మూరు రామచంద్రారావు, గౌరవ అధ్యక్షుడు సభావట్ బిచ్చనాయక్, ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు దొడ్ల సత్యనారాయణరెడ్డి ఆదివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

పీహెచ్‌సీకి డాక్టర్ నారాయణ బాధ్యతల స్వీకరణ

పెద్దకొత్తపల్లి, మార్చి 16: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రెగ్యులర్ డాక్టర్‌గా ఆదివారం నారాయణస్వామి బాధ్యతలు స్వీకరించారు. గతంలో బిజినేపల్లి మండలం లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసే డాక్టర్ రోహిత్ ఉన్నత చదువుల నిమిత్తం హైదరాబాద్‌కు వెళ్లినట్లు వైద్యాధికారి నారాయణ స్వామి 'నమస్తే తెలంగాణ'తో తెలిపారు. దవాఖానలోని సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు.

ఛలో ఢిల్లీకి తరలిరండి

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 16: జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ లక్ష్మణాచారి భవన్‌లో ఛలో ఢిల్లీ పోస్టర్‌ను జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మిక రంగంలో దేశవ్యాప్తంగా 10కోట్లకు పైగా కార్మికులు పని చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ చట్టానికనుగుణంగా రాష్ట్రాలు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయడం నిర్మాణ పనుల నుంచి ఒక శాతం సెస్సు వసూలు చేసి కార్మిక సంక్షేమానికి ఉపయోగించాలని చట్టం నిర్దేశించబడిందన్నారు. దేశంలో కార్మిక సంక్షేమంకోం ఏర్పాటు చేసిన వివిధ బోర్డులను తీసుకురావాలన్నారు. ఢిల్లీకి పెద్ద ఎత్తున కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, ఏఐటీయూసీ సిద్దేసి విజయ్, భూపేశ్, శ్